జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 20 నవంబర్ 2025 పేజీలు : 14




2 లో..




## పారుపల్లి లో పాడి రైతుల ధర్నా

## ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

పేద,బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఆమె ప్రత్యేక కృషి
ఆమె ధైర్యం ,ప్రతీ మహిళకు ఆదర్శనీయం
నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి
ఘనంగా ఇందిరాగాంధీ 108 వ జయంతి వేడుకలు



వార్త 2లో

## బాల్య వివాహాలు అరికట్టే బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉంది

బాల్యవివాహాలు, బాలికలపై లైంగిక అత్యాచారాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది ..జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




నల్గొండ నవంబర్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

ఆడ శిశువుల అక్రమ విక్రయాలు, బాల్యవివాహాలు, బాలికలపై లైంగిక అత్యాచారాల వంటివి జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లాలోని మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్ల పరిధిలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకంటున్న నేపథ్యంలో గ్రామస్థాయిలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (వి సి పి సి) లను బలోపేతం చేసే విషయంపై బుధవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, సిడిపిఓలు, సూపర్వైజర్లు, ఎంపీ ఓలతో సమావేశం నిర్వహించారు. విసిపిసిలలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్, గ్రామ పాలన అధికారి, గ్రామ పోలీస్ అధికారి సభ్యులుగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల ఆడపిల్లలను అక్రమంగా దత్తత ఇవ్వడం, బాల్య వివాహాలు చేస్తు న్నారని తెలిపారు. అలాగే...మిగతా 2లో



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన

వార్త 9లో

## పిల్లల పై మమకారం... తప్పుత్రోవ పట్టించింది..!

మాన్ తండా లో ఇద్దరు శిశువులను తెచ్చుకున్న ఇరువురు దంపతులు
శిశు విక్రయలంటూ ప్రచారం
డిఎస్పీ ఆధ్వర్యంలో విచారణ
పసికందులను జిల్లా శిశు గృహకు తరలింపు



వార్త 2లో

## యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన శివసేన రెడ్డి.



వార్త 9లో

# పారుపల్లి లో పాడి రైతుల ధర్నా

రాజాపేట నవంబర్ 19, (ప్రజా జ్యోతి))

రాజాపేట మండలం పారుపల్లి గ్రామంలోని పాడి రైతులు బుధవారం పాల సంఘం ఆవరణములో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి 8బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. పాలకులు బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో మదర్ డైరీ ని రైతులందరూ కలిసి పెద్ద ఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మాజీ చైర్మను సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లల పై మమకారం... తప్పుత్రోవ పట్టించింది..!

మాన్ తండా లో ఇద్దరు శిశువులను
తెచ్చుకున్న ఇరువురు దంపతులు
శిశు విక్రయలంటూ ప్రచారం
డిఎస్పీ ఆధ్వర్యంలో విచారణ
పసికందులను జిల్లా శిశు గృహకు తరలింపు

మిర్యాలగూడ, నవంబర్ 19,( ప్రజాజ్యోతి ):

పెళ్లిఅయ్యి ఏళ్లు గడిచినా పిల్లలు లేకపోవడంతో.. చుట్టుపక్కల వారి ఎత్తిపొడుపులు.. సమాజం చిన్నచూపు చూస్తున్న బాధలో... దంపతులు ప్రభుత్వం నిబంధనలను పట్టించుకోకుండా తప్పు త్రోవ పడుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం దత్తత విషయంలో నిబంధనలను సులభతరం చేస్తూన్నప్పటికీ.. సరైన ప్రచారం లేక అవగాహన రాహిత్యంతో.. దొంగ చాటుగా బిడ్డలను తీసుకురావటమో.. కొనుగోలు చేయటమో చేస్తూ అడ్డంగా దొరికిపోతున్నారు. ఇలాంటి సంఘటన బుధవారం దామరచర్ల మండలంలోని మాన్ తండాలో వెలుగు చూసింది. గ్రామానికి చెందిన వాంకుడోత్ బుజ్జి- సేవ, లావుడి ఊర్మిళ- సంజీవ దంపతులకు వివాహం జరిగి ఏళ్లు గడిచినప్పటికీ సంతానం కలగలేదు. కానీ ఆ రెండు కుటుంబాల్లో అకస్మాత్తుగా శిశువులుదర్శనమివ్వడంతో శిశు విక్రయాలు చేపట్టినట్లు గ్రామంలో ప్రచారం జరిగింది. అనుమానం వచ్చిన గ్రామానికి చెందిన అంగన్వాడి సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న జిల్లా బాలల రక్షణ అధికారులు, మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లు గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. వాంకుడోత్ బుజ్జి సేవా



దంపతులు నెల రోజుల క్రితం సాగర్ ప్రాంతం నుండి ఆడ శిశువును, లావుడి ఊర్మిళ సంజీవ దంపతులు మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి పరిసర తండాల నుండి మూడు నెలల మగ శిశువును తీసుకువచ్చినట్లు వెలుగు చూసింది. కాగా తమ బంధువుల వద్ద నుండి తీసుకొచ్చినట్లు రెండు కుటుంబాల వారు వెల్లడిస్తున్నట్లు సమాచారం.కాగా శిశువులను కొనుగోలు చేసి తీసుకు వచ్చారా, బంధువుల వద్ద నుండి తీసుకువచ్చారనే విషయంపై పోలీసులు లోతుగా విచారణ చేపడుతున్నారు. శిశువులను జిల్లా శిశుగృహకు తరలించారు. జిల్లా బాలల రక్షణ యూనిట్ అధికారిణి వి. రమణ, కొండ్రపోల్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జి సంజీరాణి లు ప్రభుత్వం దత్తత అంశాన్ని సులభతరం చేసిందని, నిబంధనలు మేరకు చట్టపరంగా దత్తత తీసుకోవాలని, హిస్టారీతిలో శిశువులను తీసుకురావడం నేరమని తెలిపారు.



# బాల్య వివాహాలు అరికట్టే బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉంది

బాల్యవివాహాలు, బాలికలపై లైంగిక అత్యాచారాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత
ప్రతి ఒక్కరిపై ఉంది
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

(మొదటి పేజీ తరువాయి)



మాయమాటలు చెప్పి యుక్తవయసు రాకముందే అమ్మాయిలను గర్భవతులుగా చేయడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని, వీటన్నిటిని తగ్గించడంలో గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓలు పంచాయతీ క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. ఈ విషయంపై ఎంపీడీఓలు తక్షణమే పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఏ గ్రామంలో ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందని, ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు సంభవించినప్పుడు గ్రామపంచాయతీ కార్యదర్శి మొదలుకొని సంబంధిత వ్యక్తులందరూ స్పందించాల్సిన అవసరం ఉందని, విషయాన్ని ఆశమాషిగా తీసుకోవద్దని, సీరియస్ గా తీసుకోవాలని చెప్పారు.విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీల సమావేశాలను ఈ నెల 30లోగా పూర్తి చేయాలని, ఇందుకు షెడ్యూల్ తయారు చేసుకొని విడతల వారీగా సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశాల్లో ఆడ శిశువుల అక్రమ దత్తత, బాల్యవివాహాలు, బాలికలు యుక్త వయసులో గర్భం దాల్చడం తదితర అంశాల పై చర్చించాలని, పై అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. బాల్యవివాహాలు అరికట్టే బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉందని అన్నారు. పై అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కిందిస్థాయి వరకు తీసుకువెళ్లాలని, ఇందుకుగాను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సమాచారానికి సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లు, పాటలు, కళారూపాల ద్వారా, ప్రత్యేకించి లంబాడా భాషలో తయారు చేయిస్తున్నామని, గ్రామస్థాయి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీల సమావేశాలు నిర్వహించే ముందే గ్రామాలలో మైకుల ద్వారా వీటన్నిటిని ప్రచారం చేయించాలని తెలిపారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బాలవివాహాలు, చిన్న వయసులోనే గర్భం దాల్చడం, అక్రమ దత్తత, మత్తుమందులకు బానిసలు కాకుండా ఉండే అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, గుర్తించిన తండాలు, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు కల్పించిన తర్వాత మరోసారి పరిస్థితిని సమీక్షించడం జరుగుతుందని ఆమె తెలిపారు. గ్రామ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీల సమావేశాలకు తనతో పాటు, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్, ఏఎస్పీ, జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని ఆమె వెల్లడించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# భారతదేశ చరిత్రలో ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

పేద,బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఆమె ప్రత్యేక కృషి
ఆమె ధైర్యం,ప్రతీ మహిళకు ఆదర్శనీయం
నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి
ఘనంగా ఇందిరాగాంధీ 108 వ జయంతి వేడుకలు

నాగార్జునసాగర్ నవంబర్ 19 ప్రజాజ్యోతి



భారతదేశ చరిత్రలో ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీ యమైనవి అని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు,బుధవారం ఇందిరాగాంధీ 108 వ జయంతిని పురస్కరించుకుని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హిల్ కాలనీలో అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో భాగంగా నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా హిల్ కాలనీలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు,ఆ తరువాత ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద,బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఆమె జీవితాంతంలో అనేక కృషి చేశారు, భారతదేశ చరిత్రలో ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీ యమైనవి ఎమ్మెల్యే బ్యాంకులను జాతీయం చేసి సామాన్యులకు రుణాలు అందించడంలో,పేదరిక నిర్మూలనకు ఆమె చేపట్టిన సంస్కరణలు దేశాభివృద్ధికి దిక్సూచిగా నిలిచాయి.ఆమె ధైర్యం,ప్రతీ మహిళకు ఆదర్శనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ కొండ అన్నపూర్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ రామకృష్ణారెడ్డి,యువజన నాయకులు పగడాల నాగరాజు,ఓబిసి నాయకులు శ్రీను,ఎ ట్టణ ఓబిసి నాయకులు జంగన్న,మాజీ వైస్ చైర్మన్ బిన్నీ,పార్టీ సీనియర్ నాయకులు,సురేష్,బాలాజీ నాయక్,శంకర్,మద్దాల భాను,వేణు, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర వాములు కూల్చొద్దు

## ప్రభుత్వ అధికారులు కుమ్మరి కులస్తుల వృత్తిని సంరక్షించాలి

### తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం



### నల్గొండ జిల్లా రేగట్ట గ్రామంలో కుమ్మరి వాముల ను పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టీ ఆర్ కె ఎస్ నాయకులు

**నల్గొండ నవంబర్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

కుమ్మర వృత్తిదారుల సంఘం నల్గొండ జిల్లా, రేగట్టే గ్రామం లో బుధవారం నల్లగొండ జిల్లా, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) రాష్ట్ర అధ్యక్షులు నడికుడా జయంత్ రావు నాయకత్వంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజి గిరి దయానంద్, రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం మరియు రాష్ట్ర కమిటీ సూచనలతో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, నల్లగొండ జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి, కో-కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో రెగట్టే గ్రామ కుమ్మర వృత్తిదారుల సంఘం కులస్తులు, గ్రామ కులస్తుల సమక్షంలో కుమ్మరి వాములను సందర్శించడం జరిగింది, గత కొద్ది రోజుల క్రితం ప్రభుత్వ అధికారులు కుమ్మరి కులస్తులను పిలిపించి కుమ్మరి వాముల వద్ద అంగన్వాడి స్కూలు భవనము కొరకు గత కొద్ది రోజుల కింద గ్రామ కమిటీ తీర్మానం చేసినది కావున భవనము మంజూరు అయింది ఈ స్థలములో కొంత భాగం అంగన్వాడి స్కూలు భవనం కొరకు కుమ్మరి కులస్తులు సహకరించ గలరని తెలిపారు. అప్పుడు వెంటనే అందు బాటులో ఉన్నవారు ఇక్కడ నిర్మాణం చేయొద్దు ఈ గ్రామంలో చాలా చోట్ల ఖాళీ భూములు ఉన్నాయి అక్కడ చేసుకోండి అని తెలియపరిచినారు. అయినా అధికారులు వినకుండా త్వరలో ఈ స్థలంలో కొంత భాగం అంగడి వాడి స్కూలు భవనం కట్టబోవుచున్నామని తెలియపరచి వెళ్ళిపోయినారు, వెంటనే గ్రామ వార్డు మెంబర్ దొమ్మాటి కొండయ్య, గ్రామ శాఖ సభ్యుడు దొమ్మాటి శేఖర్ గ్రామ కులస్తులు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి ఆర్ కె ఎస్) జిల్లా నాయకులకు, రాష్ట్ర నాయకులకు, రేగట్టే కుమ్మరి వాముల సమస్య తెలియపరచి బుధవారం గ్రామానికి వచ్చి మా కుమ్మరి వాములను కాపాడాలని విన్నవించుకున్నారు, ఇట్టి విషయం లో రాష్ట్ర జిల్లా నాయకులు కుమ్మరివాముల దగ్గరికి వెళ్లడం జరిగింది, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ తాత ముత్తాతల నుండి చాలా సంవత్సరాల క్రితం పడవబడిన భూములను చెట్లు, రాళ్లు, రప్పలు, కంప, ఎగుడు దిగుడుగా ఉన్న భూమి చదును చేసుకుని కుమ్మరివాములు నిర్మించినారు. ఇట్టి కుమ్మరి వాములో కుండలు కాల్చుచున్నారు. అక్కడ ఉన్న వాములు మన కులస్తులు వృత్తి పని చేసుకుంటూ జీవనోపాధి చేస్తున్నారు, కుమార్ల జీవనోపాధికి ఉన్న కుమ్మరి వాములు కులుచవద్దు, సబండ కులాలకు మనిషి పుట్టిన దగ్గర నుండి చనిపోయే వరకు కుండలు అందించే కుమ్మరి వారము కుమ్మరి వృత్తిని కాపాడుటకు ప్రభుత్వ అధికారులు సహకరించగలరని మరొక చోట ఈ గ్రామంలో అంగడి వాడి స్కూలు నిర్మాణం చేసుకోగలరని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము ఇట్టి వాముల జోలికి రాకుండా ఉండి వాములు ఉన్న స్థలాన్ని రేగట్టే కుమ్మరి కులస్తుల గ్రామ శాఖకు పట్టాలు ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు, 148 జి వో ప్రకారంగా రేగట్టే గ్రామ కులస్తులకు ఆధునిక పరికరాలు అందించి ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి వారిని చైతన్య పరచాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు తాడూరు చంద్రం, ఆరూరి బాల నర్సయ్య, జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏరుకొండ హరి, నల్లగొండ నియోజక వర్గం ఇన్చార్జి నిమ్మన గోటి శ్యాంప్రసాద్, మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి చిలువేరు సత్తయ్య, కనగల్లు మండలం మాజీ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, తొమ్మాటి కొండయ్య, దొమ్మాటి శేఖర్ దోమ్మాటి మల్లికార్జున్, దొమ్మాటి శ్రీనివాసులు,గ్రామ మహిళలు తదితరులు కులస్తులు పాల్గొన్నారు.







# జిల్లాలో ఎంపిక అయిన వికలాంగుల లబ్ధిదారులకు సహాయ పరికరాలు పంపిణి వెంటనే చేయాలి

## ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

**రామన్నపేట నంబర్ 19 ప్రజా జ్యోతి**



ఏవో జగన్మోహన్ గారికి వింత పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు స్వరూపంగా ప్రకాష్ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ గార్లు మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక అయిన వికలాంగుల లబ్ధిదారులకు సహాయ పరికరాలు వెంటనే పంపిణి చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి డిమాండ్ చేస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఉచితంగా సహాయ పరికరాలు పంపిణి చేసేందుకు లబ్ధిదారుల ఎంపిక కోసం 2025 జూన్ 6 నాడు టీపీసీసీ/సి1/119/2024 పేరుతో నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో పరికరాల కోసం వేలాదిమంది వికలాంగులు దరఖాస్తులు చేసుకున్నారు. 7920 మంది లబ్ధిదారులకు 16 రకాల సహాయ పరికరాలు పంపిణి చేయడానికి జిల్లా స్థాయిలో లబ్ధిదారుల ఎంపిక జరిగి నెలలు గడుస్తుంది.కానీ నేటికీ పంపిణికి చేయలేదు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా పరికరాల పంపిణి కోసం 50 కోట్లు కేటాయించినది.సహాయ పరికరాల కోసం ఎంపిక అయిన లబ్ధిదారులు పరికరాల కోసం ఎదురుచూస్తున్నారు. తక్షణమే సహాయ పరికరాలను పంపిణి చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి యాదాద్రి భువన జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేయడం చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు స్వరూపంగా ప్రకాష్ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ జిల్లా కోశాధికారి కొత్త లలిత బోనగిరి టౌన్ అధ్యక్షులు ఎషాల గోపి తదితరులు పాల్గొన్నారు

# దుబ్బాక గ్రామానికి చెందిన గుండాల మణిదీప్ కు కొడంగల్ వ్యవసాయ కళాశాలలో సీటు

**రామన్నపేట నవంబర్ 19 ప్రజా జ్యోతి**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో , బీఎస్సీ అగ్రికల్చర్ మొదటి సంవత్సరం కోసం నిర్వహించిన కౌన్సిలింగ్ లో రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన గుండాల రమేష్, లక్ష్మీ కుమారుడు గుండాల మణిదీప్ వికారాబాద్ జిల్లా కొడంగల్ వ్యవసాయ కళాశాలలో సీటును సాధించాడు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కొడంగల్ వ్యవసాయ కళాశాలను 30 సీట్లతో ఈ సంవత్సరమే ప్రారంభించారు .వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరిగిన కౌన్సిలింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య చేతుల మీదుగా గుండాల మణిదీప్ వ్యవసాయ కళాశాల ప్రవేశపత్రాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ అల్దాస్ జానయ్య మణిదీపను అభినందించారు.బాగా కష్టపడి చదువుతూ నిరంతర సాధనతో విజయాన్ని సాధించి విశ్వవిద్యాలయానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మణిదీప్ వైస్ కౌన్సిలర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# మత్స్యకారుల సంక్షేమ మే ప్రభుత్వ ధ్యేయం

**నాగారం నవంబర్ 19ప్రజా జ్యోతి.**

మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి నియోజక వర్గ శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.బుధవారం నాగారం పెద్ద చెరువులో చేప పిల్లల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం మొత్తంలో 25 లక్షల ముదిరాజుల ఉన్నారని అన్నారు. నియోజక వర్గం 64 పెద్ద చెరువులు 209 చిన్న చెరువులు ఉన్నాయని అన్నారు.చెరువులో చేప పిల్లలు విడిచి పెట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లో చేపల వనరులు మెరుగు పడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే 100% రాయితీని ముదిరాజులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పెద్ద చెరువులో లక్ష అరవై వేల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది అని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగుల్ నాయక్ ఇరిగేషన్ ఈ ఈ యాదగిరి ఎమ్మార్వో హరి కిషోర్ శర్మ ఎంపీడీవో భీమ్ సింగ్ ఏవో కృష్ణ కాంత్ నాయకులు ఆకుల బుచ్చిబాబు తోడుసు లింగయ్య ఎల్సోజు నరేష్ కన్నెబోయిన వెంకట బిక్షం కడియం పరమేశ్వర్ పానుగంటి నరసింహారెడ్డి ఎర్ర యాదగిరి ఎలమ కంటి సోమన్న బైరబోయిన మహారాజ్ ముకుందరెడ్డి సైదులు మంగదుడ్ల దశరథ పరుశరాములు లాక వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# బోర్డు నిధులను దారి మళ్లించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## –సీఐటీయూ అనుబంధ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్

**హుజూర్ నగర్ నవంబర్ 19 ( ప్రజా జ్యోతి)**

బోర్డు నిధులను దారి మళ్లించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ అనుబంధ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్కా స్వామి గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ఐక్య భవన నిర్మాణ కార్మిక సంఘాల పిలుపు మేరకు జరిగే నవంబర్ 28 న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద, డిసెంబర్ 5 న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట జరగనున్న ధర్నాలకు మద్దతుగా,బుధవారం హుజూర్ నగర్ నియోజకవర్గంలో కార్మికులు భారీ బైక్ ర్యాలీ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సోమయ్య గౌడ్ మాట్లాడుతూ,

నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వెల్ఫేర్ బోర్డు నిధులను 346 కోట్లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చారని, ఆఫీసుల సుందరీకరణ ఫర్నిచర్ ఇతర అవసరాల పేరుతో బోర్డు నిధులను దారి మళ్లించిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సెస్సు పగడ్బందీగా వసూలు చేసి కార్మికుల సంక్షేమ కార్యక్రమాలకే వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల బోర్డు నుండి వెలువడిన జీఓ నెంబర్ 12ను సవరించి ప్రమాద మరణానికి ?10 లక్షలు, సహజ మరణానికి ?5 లక్షలు, కార్మికుల పిల్లల పెళ్లి, ప్రసవం వంటి సందర్భాలకు సాయంగా ?1 లక్ష అందించలని, నిధులన్నీ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా కాకుండా వెల్ఫేర్ బోర్డు ద్వారా నేరుగా సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలని , కార్మికులకు ప్రయోజనం లేని సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, 60 ఏళ్లు నిండిన ప్రతి నిర్మాణ కార్మికుడికి ?9,000 పెన్షన్ అమలు చేయాలని, పెండింగ్ క్లెయిమ్‌లకు వెంటనే నిధులు



విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి ప్రసాద్, బండి భాస్కర్, సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు జంజనం కోటేశ్వరరావు, ధనావత్ నెహ్రూ, షేక్ నాగుల్ మేరా షేక్ ముస్తఫా, పల్లపు రామకృష్ణ, షేక్ నాగుల మీరా, నకరికంటి అంజయ్య, కంచుపాటి రాంబాబు, డి శ్రీను, అస్సాం సాయిబు, ఏడుకొండలు, రుతమ్మ, పార్వతి, సక్కు, నాగేంద్రబాబు, రాజేష్, రంగా తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా గాంధీ గొప్ప ప్రధాని

### పేదలకు భూమి పంచిన నేత



సంస్థాన్ నారాయణపురం,

నవంబర్ 19, (ప్రజాజ్యోతి) : ఇందిరాగాంధీ గొప్ప ప్రధాని అని కాంగ్రెస్ నేతలు కొనియాడారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బుధవారం ఇందిరాగాంధీ జయంతి నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భూ సంస్కరణ లు తీసుకువచ్చి పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత ఇందిరాగాంధీకి దక్కింది అన్నారు. గరీబీ హటావో, బ్యాంకుల జాతీకరణ, రాజభరణాల రద్దు వంటి అనేక సంస్కరణలు చట్టాలు చేసిన ఘనత ఇందిరా గాంధీ కె దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి బిక్షపతి నాయక్, కార్యదర్శి నోముల మాధవరెడ్డి, సీనియర్ నాయకుడు ఎండి అక్బర్ అలీ, ఉప్పల లింగస్వామి, దోనూరు జయపాల్ రెడ్డి, రాచకొండ రమేష్ బాబు, కరెంటు రమేష్ నాయక్, చిలువేరు శంకర్, ఉప్పల నాగరాజు, బాలగోని మల్లేష్, అబ్బగోని వంశీ యాదవ్, పర్వతబోయిన నరసింహ, మీనుగు గోపాల్, సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరి కోత యంత్రాల దోపిడీని నియంత్రించాలి

**పత్తి కొనుగోళ్ళ పై విధించిన నిబంధనలు ఎత్తి వేయ్యాలి**

**గుండు వెంకటనర్సు**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**



మోత్కూర్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ రైతుల అవసరాన్ని ఆసరా చేసుకొని వరికోత యంత్రాల ఎజెంట్లు చేస్తున్న దోపిడీని నియంత్రించి, పత్తి కొనుగోళ్ల పై విధించిన నిబంధనలు ఎత్తివేసి, మద్దత్తు ధరకే పత్తిని కొనుగోలు చెయ్యాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ. మొన్న కురిసిన వర్షాలకు రైతులు అన్ని విధాలా నష్టపోయారని, అరుకాలం కష్టపడి, అప్పులుతెచ్చి పెట్టుబడులు పెట్టి పండించిన పంట చేతికోచ్చే సమయంలో అకాల వర్షాలతో వరిపంట నీట మునిగి నెలకొరిగిందని, దీన్ని అదునుగా బావించిన , వరికోత యంత్రాల ఎజెంట్లు గంటకు 3000 రూపాయలు ఉన్న రేటును ఏకంగా వెయ్యి రూపాయలు పెంచి, నాలుగు వేలు ఇస్తేనే వరికోత కోస్తామని రైతులను ఇబ్బందులకు గురించేస్తున్నారని అన్నారు. రైతులు రేయింబవళ్ళు కష్టపడి సాగుచేసి పండించిన పంటలు వాతావరణ మార్పులు అకాలవర్షాలు, తుఫాన్ లాంటి ప్రకృతి వైపరీత్యాలతో, రైతులు నష్టపోతున్నప్పటికి ప్రభుత్వాల పైన నమ్మకంతో రైతులు తాము పండించిన పంటలను కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే, ఎకరాకు 12 క్వింటాలు కొనాలనే నిబంధనను సీసీఐ 7 క్వింటాలకే కుదించడం దారుణమని, చలితీవ్రంగా ఉన్న ఈ పరిస్థితిలో 12 శాతం తేమ ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

# డిసెంబర్ 31 లోపు అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు





## ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్ వెల్లడి

మిర్యాలగూడ, నవంబర్ 19,( ప్రజాజ్యోతి ):

గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన మిర్యాలగూడ పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లను డిసెంబర్ 31 లోపు అర్హులైన పేదలకు అందజేస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ అర్ ) బుధవారం వెల్లడించారు. ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సాగర్ రోడ్ లో ఉన్న ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అటుపై పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధాని అయిన ఇందిరా గాంధీ అనేక సంస్కరణలు చేపట్టి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిందన్నారు. ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీ స్ఫూర్తితో మిర్యాలగూడ అభివృద్ధి పథంలోనడిపిస్తామన్నారు. గత పాలకులు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి పేదల కోసం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీపంపిణీ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రజాపాలనతో దూసుకుపోతున్న తాము డిసెంబర్ 31 లోపు అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, చిరుమర్రి కృష్ణయ్య, పొదిలి శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి, చిలుకూరి బాలు, గోదాల జానకి రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పట్టణంలో పడకేసిన పారిశుద్ధ్యం:?

**రోడ్లపై ఏరులై పారుతున్న డ్రైనేజీ మురికి నీరు!**

**మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**

నాగార్జునసాగర్ నవంబర్ 19 ప్రజా జ్యోతి

పట్టణంలో రోడ్లపై ఏరులై పారుతున్న డ్రైనేజీ మురికి నీరు,ఆవేదన వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు,బుధవారం నాగార్జునసాగర్





నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పైలాన్ కాలనీ పదవ వార్డు ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా మురుగునీటి పారుదల వ్యవస్థ రోడ్లపై నిలిచిపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామనరు. కొంతకాల ఁగా ఇక్కడి రోడ్లన్నీ కలుషితమైన డ్రైనేజీ నీటితో నిండి పొంగి పొరులుతుంది, మురుగునీటి కాలుష్యం తో అనేక అనారోగాలు తలెత్తుతున్నాయి,ముఖ్యంగా డెంగు,మలేరియా,వంటి దోమలు విపరీతంగా పెరిగిపోయాయి,ఈ నేపథ్యంలో డెంగ్యూ,మలేరియా వంటి విష జ్వరాలు సంభవిస్తున్నాయి,మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా,ఇంతవరకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి,ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, కాలనీవాసులు కోరుతున్నారు.

# ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్య....

రాజాపేట, నవంబర్ 19, (ప్రజా జ్యోతి)

రాజాపేట మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహంకు బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలవేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ దేశానికి ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు బీర్ల ఐలయ్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దూది వెంకటాపురం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూమి పూజ చేశారు.. దూదివేంకటపురం గ్రామ సమీపంలో లో ఓల్టేజ్ సమస్య ఉండటం తో 200మంది రైతుల సమస్య పరిష్కార మార్గంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం కోసం భూమి పూజ చేశారు దీంతో పాటు ఆలేరు నియోజకవర్గంలో నూతనంగా ఇంకో 7 సబ్ స్టేషన్ మంజూరి అయినట్లు బీర్ల అయిలయ్య తెలిపారు. రాజపేట మండలం



కేంద్రంలోని స్వయంభు పుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మున్సిపల్ కేంద్రంలో ఇందిరా గాంధీ జయంతి మహోత్సవం



మోత్కూర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి)


యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో దివంగత మాజీ ప్రధాన మంత్రి ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, గుండగోని రామచంద్ర గౌడ్, ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించి,అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషంట్ లకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# నూతన పత్తి పంట విధానంలో అధిక దిగుబడులు సాధించవచ్చు



సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 19, (ప్రజాజ్యోతి) : అధిక సాంద్రత పత్తి సాగు విధానం ద్వారా రైతులు అధిక దిగుబడులను పొందవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ డి శ్రీలత అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం లో బుధవారం అభ్యుదయ రైతు జైపాల్ వ్యవసాయ పొలంలో పత్తి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగు విధానం పై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీలత మాట్లాడుతూ ఈ విధానంలో ఎకరాకు 25 నుంచి 35 వేల వరకు మొక్కలు నాటాలన్నారు. వర్షాధారంగా పండే ఈ పత్తి 9 నుంచి 13 క్వింటాళ్ల వరకు దిగుబడి పొందవచ్చునన్నారు. ఈ పద్ధతిలో సాగు చేస్తే రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎకరాకు 5000 చొప్పున ప్రోత్సాహకంగా డబ్బులు అందజేస్తుందన్నారు. ఒకేసారి పత్తిని ఏరడం వల్ల రైతులకు నష్టం తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పూజ, ఎఫ్ పి ఓ పుష్ప రెడ్డి, రైతులు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కారు ప్రమాదం లో గాయపడిన వ్యక్తి మృతి





నాగారం నవంబర్ 19 ప్రజా జ్యోతి.

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా జనగాం సూర్యాపేట ప్రధాన రహదారి పై పెట్రోల్ బంకు సమీపం లో ఇటీవలే జరిగిన కారు ప్రమాదం లో గాయపడిన పెరుమాళ్ళ అశోక్ (45) చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు పోలీస్ లు తెలిపారు. ఈ ప్రమాదం లో మృతుల సంఖ్య రెండుకు చేరింది అన్నారు. మరో వ్యక్తి కి చెయ్యి విరగగా చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

# శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

## హౌసింగ్ ఏఈ గోపిసింగ్

అడ్డగూడూరు నవంబర్ 19( ప్రజా జ్యోతి)





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం మండలంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఆసరుగా నిలుస్తున్నాయి ఇందిరమ్మ ఇండ్లు మండలంలోని శరవేగంగా కొనసాగుతున్నాయి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎంపికైన లబ్ధిదారులు ముమ్మరంగా చేపడుతున్నారు ఈ ఏడాది ఆగస్టులో లబ్ధిదారులు ముగ్గులు పోసుకొని నిర్మాణాలు పిల్లర్లు ఏర్పాటు చేసుకొని బేస్మెంట్ వరకు లెవెల్ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతూ స్లాబ్ లేవల్ వరకు వచ్చాయి కొందరు లబ్ధిదారులు స్లాబులు వేసుకున్నారు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంచుకున్న గ్రామం మానాయకుంట గ్రామంలో బోడ చంద్రయ్య ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేశారని గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని హౌసింగ్ ఏఈ గోపిసింగ్ తెలిపారు మండలంలోని 17గ్రామ పంచాయతీలో 275 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి మొదలు కానివి 44 వీటిలో మార్కౌట్ అయినవి 231 బేస్మెంట్ లెవెల్ 215 రూఫ్ లేవల్ 142 రూఫ్ కాస్ట్ లెవెల్ రూప్ 97 కంప్లీట్ అయినవి 1 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 95% బిల్లులు పూర్తయ్యాయని హౌసింగ్ ఏఈ గోపిసింగ్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంత తొందరగా పూర్తి చేస్తారో అంత త్వరగా బిల్లులు వస్తాయని హౌసింగ్ ఏఈ తెలిపారు.హౌసింగ్ ఏఈ గ్రామాలలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి పరిశీలిస్తున్నారు లబ్ధిదారులతో మాట్లాడి బిల్లులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు హౌసింగ్ ఏఈ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందుబాటులో ఉండి ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం ఫోన్ చేస్తే సమాచారం అందిస్తూ విధి నిర్వర్ణను బాధ్యతగా నిర్వహిస్తూ లబ్ధిదారుల ఇంటి సమస్యలను పరిష్కరించే దిశగా చేస్తున్నానని అన్నారు.

## మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపిన బిజెపి నేతలు



మోత్కూర్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మోకాళ్లపై కూర్చొని నిరసన తెలుపడం జరిగింది పాలకులు మారిన మోత్కూరు రహదారుల తలరాతలు మారలేదు నత్తలే నవ్వుకుంటున్నారు మోత్కూర్ మున్సిపాలిటీ రాజన్న గూడెం నుండి మదర్ డైరీ వరకు ఉన్నటువంటి రోడ్డు నిత్యం యాక్సిడెంట్లు మరియు దుమ్ము ధూళితో ప్రయాణికులు హడలిపోతున్నారు అంబేద్కర్ చౌరస్తా దగ్గర నుండి ఇందిరానగర్ కాలనీ వరకు మధ్యలో డివైడర్ వేసి రోడ్డు నిర్మించాలి కొద్ది దూరం డివైడర్ వేసి రోడ్డు మరిచారు భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షురాలు, చాడ మంజులా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, కందుకూరు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి, అన్నపు సత్యనారాయణ, పట్టణ కార్యదర్శులు, ముత్తినేని తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జిల్లా యూత్ జేఏసీ చైర్మన్ గా కట్టెకోలు దీపెందర్

**నల్గొండ నవంబర్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జిల్లా బీసీ యూత్ జేఏసీ చైర్మన్ ఎన్నిక సమావేశం బీసీ జేఏసీ కార్యాలయంలో బుధవారం బీసీ జేఏసీ చైర్మన్ మునాస ప్రసన్నకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. బీసీ యూత్ జేఏసీ ఎన్నిక





సమావేశంలో వివిధ కుల సంఘాల అధ్యక్షులు, నాయకులు, బీసీ సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొని బీసీ యూత్ జేఏసీ జిల్లా చైర్మన్గా కట్టెకోలు దీపేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా బీసీ యూత్ జేఏసీ చైర్మన్ కట్టెకోలు దీపేందర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించి తనమీద నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న అన్ని కుల సంఘాల అధ్యక్షులకు బీసీ సంఘాల అధ్యక్షులకు నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో ఉన్న బీసీ యువకులందర్నీ ఏకతాటిపైకి తీసుకువచ్చి బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేసి రిజర్వేషన్లు సాధించుకుని రాజ్యాధికారం దిశగా అడుగులు వేయడానికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్లాలని చూస్తే సహించేది లేదని రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# సిడిఎఫ్ డి ని సందర్శించిన రాజపేట విద్యార్థులు

**రాజాపేట, నవంబర్ 19, (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు బుధవారం హైదరాబాద్లోని సి డి ఎఫ్ డి ( సెంటర్ ఫర్ డిఎన్ఎ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ )ను సందర్శించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రాం లో భాగంగా రాజాపేట వాస్తవ్యులు ఎలగందుల నరేష్ సిడిఎఫ్డిలో సీనియర్ సైంటిస్ట్ గా విధులు నిర్వహిస్తు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన సౌజన్యంతో విద్యార్థులు సిడిఎఫ్డిని సందర్శించి సమాజంలో నేర నిరూపణలో డీఎన్ఏ, ఫింగర్ ప్రింట్




ల ప్రాధాన్యత గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తల బృందం విద్యార్థులకు వివరించారు. వారి అనుమానాలను సైంటిస్టులు నివృత్తి చేశారు. సైంటిస్ట్ నరేష్ కు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు, ఎంఈఓ చందా రమేష్ లు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఆయనను అభినందించారు. విద్యార్థులు ఈ సందర్భంగా సైంటిస్ట్ రాజుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





## ఉల్సాయిపాలెంలో ఐకెపి సెంటర్ ప్రారంభం

**మిర్యాలగూడ, నవంబర్ 19,( ప్రజాజ్యోతి ):**

రైతులకు అండగా నిలిచి కంటికి రెప్పలా కాపాడుకుంటామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) అన్నారు. బుధవారం అడవిదేవులపల్లి మండలంలోని ఉల్సాయి పాలెం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాల అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే రైతులకు రెండు లక్షల రుణమాఫీ అందజేయడంతో పాటు, పెట్టుబడి సహాయం ఎకరాకు 6,000 ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ అందచేయడంతోపాటు మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. ధాన్యం అమ్మిన 72 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమవుతుందన్నారు. ఆపత్కాలంలో రైతులను ఆదుకునేందుకు తాను సీఎం సహాయ నిధికి రెండు కోట్ల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు ధీరవత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్, బండి నరసింహారావు, వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**మునుగోడు, నవంబర్,19, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని అయ్యప్ప సన్నిధానంలో ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముచ్చ పోతుల శ్రీనివాసులు గీత దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అయ్యప్ప స్వాములకు హనుమాన్ స్వాములకు శివ స్వాములకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగిలి నాగరాజు, మాజీ వార్డు సభ్యుడు



పందుల నరసింహ,బండారి ఎల్లేష్, గుంటుక కృష్ణయ్య,గురు స్వాములు పోలే వెంకటేశ్వర్లు, మిరియాల రమాశంకర్,ఆలయ పూజారి శ్రీనివాసచారి,తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి బిఆరెస్ నాయకుల సాయం..

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన మొగిలిపాక సత్తయ్య ఇటీవల పక్షవాతంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం బిఆరెస్ నాయకులు గ్రామశాఖ నుండి 25,000 రూపాయులు ఆర్థిక సహాయము అందజేశారు. వారిలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ , మాజీ ఎంపీటీసీలు ఏదునోజు రాజానారాయణ, మొగిలిపాక సంతోష్, గ్రామశాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి యాదగిరి, బిఆరెస్ పార్టీ నాయకులు ఉడుతల వాసుదేవ్, రెవల్లీ యాదగిరి, మొగిలిపాక యాదగిరి, రెవల్లీ అశోక్, మొగిలిపాక గోపాల్ , మొగిలిపాక రమేష్, జింక్ అశోక్, తొట రమేష్ , మొగిలిపాక బాల్నరసింహ ఉన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ నవంబర్ 19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల ఉపేందర్ 2006 సంవత్సరంలో రెడ్లరేపాక జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలలో టీచర్ గా సేవలందించిన ఆయన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో 2006-07 సంవత్సరానికి చెందిన విద్యార్థులు,వారి పిల్లల పేరు మీద 15000 రూపాయలను ఫిక్స్డ్ డిపాజిట్ చేసి బాండ్ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 2006 - 07 సంవత్సరానికి చెందిన గాడిపల్లి పోషయ్య,పాల్వంచ శ్రీకాంత్, మహేష్,బోదాసు బాలరాజు, జువ్వగాని శ్రీకాంత్,నోముల మమత,శైలజ,రజిత,తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో మల్కాపురంలో కోట్ల విలువైన భూ కుంభకోణం

## నలుగురు నిందితులు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు



**చౌటుప్పల్, నవంబర్ 19 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో భూమి బదిలీలపై నకిలీ 13-బి సర్టిఫికేట్లు, తప్పుడు ప్రొసీడింగ్స్ సృష్టించి కోట్ల రూపాయల విలువ చేసే భూమిని అక్రమంగా దక్కించుకునేందుకు చేసిన కుంభకోణం వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన చౌటుప్పల్ పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. భూ కుంభకోనానికి సంబంధించిన వివరాలను బుధవారం చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మథకుమార్ తెలిపారు. ఇన్స్పెక్టర్ కథనం ప్రకారం చౌటుప్పల్ తహశీల్దార్ వీరాబాయి జిల్లా కలెక్టర్‌కు పంపిన రిపోర్ట్ ప్రకారం, పక్కీర్ ప్రభాకర్ రెడ్డి చేసిన ఫిర్యాదులో సర్వే నెంబర్ 42 లోని ఏ 3.05 గుంటల భూమిని నకిలీ పత్రాలతో రాజకీయ నాయకులు తమ పేర్లపైకి మళ్లించుకున్నట్లుగా తెలిపారు. ఆర్డీవో లేఖ నం. ఏ/297/2024 ప్రకారం, భూమి బ్లాక్‌లిస్ట్‌లో ఉండి, అసలు యజమాని తెల్లపాటి భూపేష్ అని విచారణలో తేలిందన్నారు. 1994 లో సాదా రిజిస్ట్రేషన్ ను ఆధారంగా చూపిస్తూ 2007లో బి/4835/2006 నెంబరుతో నకిలీ 13-బి ని సృష్టించి, 2019 లో బి/1810/2018 ప్రొసీడింగ్స్ ను కూడా పూర్తిగా నకిలీవీ తయారుచేసిన ట్లుగా మాజీ తహశీల్దార్ సహా పలువురు సిబ్బంది లిఖితంగా ధృవీకరించారని ఇన్స్పెక్టర్ తెలిపారు. మాజీ వీఆర్వో తనీర్ విజయ్‌కుమార్, అదనపు ఆర్ ఐ సైది రెడ్డి పేర్లతో చూపిన రిపోర్టులు కూడా నకిలీవేనని విచారణలో నిర్ధారణ కావడంతో సంబంధిత పత్రాలన్నీ చౌటుప్పల్ తహశీల్దార్ పోలీసులకు అందించి నిందితులపై ఫిర్యాదు చేయడంతో పత్రాలు, సర్టిఫికేట్లు అన్నీ నకిలీవేనని స్పష్టమైన ఆధారాలు లభించడంతో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 808/2025 కేసు నమోదు చేసి ఈ రోజు ఉదయం 11.30 గంటలకు ప్రధాన నిందితులు దండు మల్కాపురం గ్రామానికి చెందిన గిరికంటి నిరంజన్ గౌడ్, వనస్థలిపురంలో నివసించే జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉప్పు రాజేశ్, నెల్లూరు జిల్లా గువ్వాడికి చెందిన భోగినేని మోహన్ రావు, దండు మల్కాపురం గ్రామానికి అత్తాపురం నరేందర్ రెడ్డి లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లుగా ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ తెలిపారు.

# అశ్రునయనాల మధ్య భూపాల్ రెడ్డి అంత్యక్రియలు

## భారీగా తరలివచ్చిన సిపిఎం శ్రేణులు, అభిమానులు

## ఆదర్శ కమ్యూనిస్టు నేత చింతల భూపాల్ రెడ్డి

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం





**చౌటుప్పల్, నవంబర్ 19 ( ప్రజా జ్యోతి ) :**

యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు, చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చింతల భూపాల్ రెడ్డి ఆదర్శ కమ్యూనిస్టు నేత అని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. భూపాల్ రెడ్డి అనారోగ్యంతో మంగళవారం మరణించిగా బుధవారం ఆయన మృతదేహాన్ని తమ్మినేని వీరభద్రం తదితర నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ కామ్రేడ్ కందాల రంగారెడ్డి హత్య అనంతరం చౌటుప్పల్ ప్రాంతంలో పార్టీకి అందివచ్చిన నికారసైన మార్సిస్ట్ కార్యకర్త చింతల భూపాల్ రెడ్డి అన్నారు. ఒక్క రోజైనా కమ్యూనిస్టుగా బ్రతికి చూడు దాని విలువ తెలుస్తుందని, ఈ రోజుల్లో ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకుల కాలంలో అనేక నిర్బంధాలకు ఎదురొడ్డి నిలిచిన నేత పేదల సమస్యలపై పోరాటాల రూపకర్త, కార్మిక కర్షక నాయకులు శత్రువుతో కూడా ప్రేమించబడే గుణం కలిగిన వాడు యువ కార్యకర్తల తయారీదారుడు, ఎర్రజెండాను, కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకున్న కాపలాదారి, శత్రువులాల్లో కూడా అభిమానులు కలిగిన నాయకుడు కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి అన్నారు. సిపిఎం పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి లు మాట్లాడుతూ చింతల భూపాల్ రెడ్డి అందరికీ ఆదర్శ నాయకుడన్నారు. చింతల భూపాల్ రెడ్డి అంతిమయాత్రలో వేలాదిమంది అభిమానులు పాల్గొని చౌటుప్పల్ పురవీధుల గుండా కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనం వద్ద నివాళులర్పించి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, చింతల దామోదర్ రెడ్డి, చీర్క సంజీవరెడ్డి, బత్తుల శ్రీశైలం, గోపగోని లక్ష్మణ్, దండా అరుణ్ కుమార్, కుమారుడు చింతల విప్లవరెడ్డి, చింతల మధుసూదన్ రెడ్డి, బత్తుల విప్లవ్ ,ఉష్కాగుల రమేష్ తదితర నాయకులతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా... వ్యక్తి మృతి మరొకరికి గాయాలు

**అనంతగిరి ,నవంబర్ 19 (ప్రజాజ్యోతి):**



మండల పరిధిలో పాలారం తండా గ్రామానికి చెందిన భూక్యా నాగరాజు తండ్రి పంతులు వయసు 42 సంవత్సరాలు వృత్తి వ్యవసాయ కూలీ అతను గత 15 సంవత్సరాలుగా పాలారం గ్రామానికి చెందిన మట్టపల్లి కోటయ్య తండ్రి కాశయ్య వద్ద సంవత్సరం జీతం వారిగా పని చేస్తున్నాడు అందులో భాగంగా వారి ట్రాక్టర్ డ్రైవింగ్ కూడా చేసేవాడు అట్టి క్రమంలో మంగళవారం అనగా 18 వ తేదీ నాడు సాయంత్రం అందాజా నాలుగు గంటల సమయంలో నాగరాజు మరియు పాలారం గ్రామానికి చెందిన పోలంపల్లి జీడయ్య తండ్రి వీరయ్య ఇరువురు కలిసి కిష్టాపురం గ్రామ శివారులోని జీడయ్య పొలంలో కోసిన సుమారు 8 బస్తాల వడ్లని పైన తెలిపిన ట్రాక్టర్ ట్రాలీ నందు లోడ్ చేసుకొని తిరిగి వస్తుండగా మార్గమధ్యలో అకస్మాత్తుగా ట్రాక్టర్ ఇంజన్ యొక్క హెడ్లైట్లు వెలగకపోవడంతో నాగరాజు తన సెల్ ఫోన్ యొక్క లైట్ సహాయంతో ఆ ట్రాక్టర్ ను ఒంటి చేతితో నడుపుకుంటూ వస్తుండటంతో అందాజా సాయంత్రం 7 గంటల సమయంలో పాలారం గ్రామ శివారులోని స్మశాన వాటిక వద్దకు వచ్చేసరికి రోడ్డుపైన ఆరబోసిన ఒడ్లు సెల్ ఫోన్ యొక్క వెలుతురుకు సరిగా కనబడక ట్రాక్టర్ ఎడమచక్రం ధాన్యం పైకి ఎక్కి ఒకేసారిగా అదుపుతప్పి కుడివైపున గల పారుడు కాలువలో పడిపోవడంతో నాగరాజు రెండు చేతులకు మరియు ఛాతికి గాయాలైనవి అదేవిధంగా పక్కన కూర్చున్న జీడయ్య కు కూడా గాయాలైనవి వారిని వెంటనే కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి నాగరాజు మరణించినాడు అని తెలిపినాడు గాయపడిన జీడయ్య చికిత్స పొందుతున్నాడు ఇట్టి విషయంలో నాగరాజు భార్య అయిన భూక్య దుర్గా బాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా అనంతగిరి ఎస్సై ఎం నవీన్ కుమార్ తెలిపారు.

# ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### అనవసర పని భారం తగ్గించాలి

### - యుటిఎఫ్ జిల్లా మహాసభలో బక్క శ్రీనివాస్ చారి

**మిర్యాలగూడ,నవంబర్ 19, ( ప్రజాజ్యోతి ):**



ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడంతోపాటు ఉపాధ్యాయులకు అనవసరమైన పనులను తగ్గించి, తరగతి బోధన విధానాన్ని బలోపేతం చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాస్ చారి అన్నారు. బుధవారం యుటిఎఫ్ జిల్లా మహాసభలు మిర్యాలగూడ పట్టణం లో జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఇన్ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ విద్య సరైన మౌలిక వసతులు లేక మసకబారి పోతుందని ప్రభుత్వం వెంటనే అన్ని సౌకర్యాలను కల్పించి ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ క్లాసులను నిర్వహించాలని కోరారు. అనంతరం యుటిఎఫ్ మిర్యాలగూడ నూతన పట్టణ శాఖను ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా కోడి రెక్క జయరాజు, ప్రధాన కార్యదర్శిగా సాజిద్ అలీ, ఉపాధ్యక్షులుగానాగేందర్, రజియా బేగం, మహిళా కార్యదర్శిగా స్వప్న, కోశాధికారిగా లావురి నెహ్రూ, కన్వీనర్ గా శివ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, అడవత్ చిన వెంకన్న, వేదశ్రీ ఉన్నారు.

# చౌటుప్పల్ లో సిపిఐ బస్సు జాతకు ఘన స్వాగతం

## సిపిఐ ప్రజా పోరాటాల రథసారధి పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి






**చౌటుప్పల్, నవంబర్ 19 ( ప్రజా జ్యోతి ) :**

వందేళ్ళ ఘనమైన చరిత్ర కలిగి, ప్రజా ఉద్యమాల సారధిగా నిలిచిన పార్టీ సిపిఐ అని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ నూరేళ్ల చరిత్రను గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ నిర్వహిస్తున్నటువంటి బస్ జాత బుధవారం చౌటుప్పల్ పట్టణానికి చేరుకున్న సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని, బ్రిటిష్ వారి నుండి మన దేశానికి విముక్తి కొరకు వీరోచితమైన పోరాటం చేసి బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురై ఆనాడు నిషేధానికి గురైన పార్టీ సిపిఐ అని, పార్టీ నేతలపై అనేక కుట్ర కేసులు పెట్టి, అనేక మందిని జైల్లో నిర్బంధించారని, అయిన వెనుకడుగు వేయకుండా ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్ర బాగాన నిలిచిన పార్టీ సిపిఐ అన్నారు. ఈ దేశంలో పేద ప్రజల గొంతుకగా నిలుస్తూ ప్రజాఉద్యమాలే ఊపిరిగా, 100 సంవత్సరాలలో ఎన్ని ఆటుపోట్లు, అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడగలిగామని, అనేక రాజకీయ పార్టీలు వస్తూ పోతూ ఉంటాయి కానీ కమ్యూనిస్టు పార్టీ మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. చట్ట సభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం తగ్గడం మూలాన కార్పొరేట్ శక్తులు ఆగడాలు మితిమీరి పోయాయని, దేశంలోని సహజ సంపదను కార్పొరేట్లకు పంచిపెట్టే విధానాలను ఈ పాలక ప్రభుత్వాలు రూపొందిస్తున్నాయని, వీటిని ప్రజాస్వామ్యవాదులు, కమ్యూనిస్టులు తిప్పికొట్టాలని వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమాల్ని బలపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో తమ కార్యచరణ కొనసాగుతుందని, త్యాగాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ చరిత్రను భావి తరాలకు అందించేందుకు బలమైన ప్రజా ఉద్యమం నిర్మిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తమ బాధ్యతగా స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎం బాల నరసింహ, జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, నాయకులు కురిమిద్దె శ్రీనివాస్, పల్లె శేఖర్ రెడ్డి, బచ్చనగోని గాలయ్య, ఎండీ ఇమ్రాన్, బోడ సుదర్శన్, దుబ్బాక భాస్కర్, పగిళ్ల మోహనరెడ్డి, కలకొండ సంజీవ, కొండూరి వెంకటేష్, పిల్లి శంకర్, ఉడుత రామలింగం, టంగుటూరు రాములు, బద్దుల సుధాకర్, రొండి నర్సింహా, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26న, జరిగే నిరసన ప్రదర్శన ను జయప్రదం చేయాలి

## - సిఐటీయు,ఏఐకేఎస్, ఏఐకే డబ్ల్యూయూ నాయకులు

**మిర్యాలగూడ, నవంబర్ 19,( ప్రజాజ్యోతి ):**

కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాల మార్పు కై సిఐటియు, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ సంయుక్తంగా ఈనెల 26న, జిల్లా కేంద్రాలలో జరిగే నిరసనలు, ప్రదర్శనలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో నిరసన ప్రదర్శన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజల పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడులు చేస్తున్నాయని, వాటిని తిప్పి కొట్టేందుకు కార్మిక, కర్షక ఐక్య పోరాటాల అవసరం ఏర్పడిందని చెప్పారు. కేంద్రంలో కార్పొరేట్ మతతత్వ శక్తుల ప్రాబల్యం పెరిగిపోతుందని దాని ఫలితంగా కార్మిక, కర్షకులకు తీరని అన్యాయంజరుగుతుందన్నారు. శ్రామికుల ప్రజాస్వామ్య హక్కులను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. కేంద్రం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రజా వ్యతిరేక విధానాల మార్పు కోసం బలమైన ఉద్యమాలు చేయాలని చెప్పారు. దీనికోసం ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిరసనలు ప్రదర్శనలు చేస్తున్నామని రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, పాదూరి శశిధర్ రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, పాల్వాయి రాంరెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, పూలమ్మ, సుకన్య, కరిమున్నిసా, లక్ష్మీనారాయణ, పాషా తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన సదస్సు



**పెన్ పహాడ్ మండలం నవంబర్ 19 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో ఎంపీడీవో జానయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో హౌసింగ్ పీడీ, హౌసింగ్ డి ఈ ఈ,హౌసింగ్ ఏ ఈ, పంచాయతీ కార్యదర్శి రమేష్ నాయక్, కొండమీది వెంకన్న, దేశగాని రాజీవ్ గాంధీ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, దొంతగాని రాంబాబు,దేశ గాని సరస్వతి కామల్ల లింగయ్య, విలాసకవి వెంకట్ రాజు, ఎర్రమళ్ళ రాధ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన

**శుభ్రపరచిన ధాన్యమును మార్కెట్ కు తీసుకురావాలి**

**రంగుమారిన ధాన్యం కొనుగోలు సమస్యను పరిష్కరిస్తాం**

**చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి**

**చౌటుప్పల్, నవంబర్ 19 ( ప్రజా జ్యోతి ) :**


రైతులు తాలు, పెల్ల లేకుండా శుభ్రపరిచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం చౌటుప్పల్ తాహసిల్దార్ వీరాబాయి తో కలిసి మండలంలోని దేవలమ్మ నాగారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డిఓ సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. రంగుమారిన ధాన్యాన్ని కారణంగా చూపుతూ మిల్లర్లు కొనుగోలు చేయడం లేదని రైతులు ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. రైతుల గోడును విన్న ఆర్డీఓ సంబంధిత మిల్లర్లతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఆర్ ఐ బాణాల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన శివసేన రెడ్డి.

**యాదగిరిగుట్ట నవంబర్ 19(ప్రజా జ్యోతి)**

:తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె శివసేన రెడ్డి బుధవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. కుటుంబసమేతముగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అంతకంటే ముందుగా ఆలయ ప్రధాన పూజారులు శివసేన రెడ్డికి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి, ఆశీర్వచనం చేశారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# యాదగిరిగుట్టలో స్వాతి నక్షత్రం పురస్కరించుకొని గిరి ప్రదక్షిణ మహోత్సవం.







**యాదగిరిగుట్ట నవంబర్ 19( ప్రజా జ్యోతి)**

శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకొని బుధవారం యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షణ మహోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరైనారు. కొండ క్రింద ఉన్న వైకుంఠ ద్వారం నుండి ఈ గిరి ప్రదర్శన కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కలు చెల్లించుకున్నారు. గిరి ప్రదక్షణ కార్యక్రమం తో యాదగిరిగుట్ట కొండపై భక్తజన సందోహం కనిపించింది.

## ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

మునుగోడు, నవంబర్, 19, (ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,మాదగోని రాజేష్ గౌడ్,. తాటికొండ సైదులు,నకరికంటి యాదయ్య. పందుల నరసింహ, పందుల భాస్కర్. పాల్వాయి జితేందర్ రెడ్డి, కుంభం చెన్నారెడ్డి. జంగిలి నాగరాజ్,దండు లింగస్వామి,జాల మణి. బోయపర్తి ప్రసాద్. దుబ్బ రవి బొందు రవి. సింగం గిరి. తదితరులు పాల్గొన్నారు...



# ఒక్క సిపిఐ కార్యకర్త వెయ్యి మందితో సమానం

## ప్రపంచం మొత్తం కమ్యూనిస్టు వైపై ఆలోచన చేస్తుంది

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**మునుగోడు, నవంబర్, 19, (ప్రజా జ్యోతి)**



ఖమ్మంలో నిర్వహించి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ. ఈనెల 15న గద్వాల నుంచి ఖమ్మం వరకు కొనసాగుతున్న ప్రచార బస్సు జాత మునుగోడు మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాబల్యం మరింత పెరగనుందని ప్రపంచం మొత్తం కమ్యూనిస్టుల నాయకత్వాన్ని కోరుకుంటుందని దేశంలో స్వాతంత్రం వచ్చాక పేద ప్రజలకు ప్రభుత్వ భూములను పంచాలని పోరాడిన ఏకైక పార్టీసీపీఐ .అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన చట్టాల కోసం నిరంతరం సిపిఐ పోరాటాలు నిర్వహించిందని రాష్ట్రంలో సాగునీరు ప్రాజెక్టుల కోసం సిపిఐ చేసిన అలుపెరుగని పోరాటాలతోనే సాగునీటి ప్రాజెక్టులు సాధించామని .పత్తి కొనుగోళ్ల విషయంలో సిసిఐ కొనుగోళ్లలో ఎకరానికి 7 క్వింటాల కు పరిమితి చేయడం పట్ల కేంద్ర ప్రభుత్వంపై ఆయన విమర్శించారుఈనెల 26న ఖమ్మం జిల్లాలో జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు. కార్మికులు కర్షకులు శ్రామికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు %ఎ%.శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, బుల్లురి నరసింహ,తీర్పారి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, గోస్కొండ లింగయ్య, బండమీది యాదయ్య, మందులపాండు, వనం వెంకన్న, ఉప్పునూతల రమేష్, కాగితం వెంకన్న, మాధగోని సత్తమ్మ, దుబ్బ వెంకన్న, ఈదులకంటి కైలాస్, బండారు శంకర్,కట్కూరి లింగస్వామి,చాపల విప్లవ్, ఉదయ్. గోపికూరు ఉదయ్ కుమార్ కట్ట దశరథ నందిపాటి అశోక్ సతీష్.తదితరులు పాల్గొన్నారు...

# సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - కెవికె హెడ్ ఇన్ చార్జి డి. నరేష్

**గరిడేపల్లి,నవంబర్ 19,(ప్రజా జ్యోతి):**

రైతాంగం సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త హెడ్ ఇన్చార్జి డి నరేష్ తెలిపారు. ప్రధానమంత్రి 21 విడత కిసాన్ సన్మాన్ నిధి యోజన పథకం నగదు బదిలీ కార్యక్రమంలో భాగంగా బుధవారం జరిగిన ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నట్లు తెలిపారు. రోజురోజుకి వ్యవసాయంలో తీసుకు వస్తున్న నూతన శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగించాలని ఆయన కోరారు. శాస్త్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయం సాగు చేస్తే రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రైతాంగం సేంద్రియ వ్యవసాయాన్ని చేపట్టాలని కోరారు. పెరిగిపోతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని ఆహార భద్రతపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే స్కీములను, సబ్సిడీలను అందిస్తుంది అని తెలిపారు. రైతులంతా ఒకే పంట పై ఆధారపడకుండా సమగ్ర వ్యవసాయ విధానాన్ని చేపట్టాలని కోరారు. రైతులు కేవలం వరి పంటనే కాకుండా కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటి కోళ్లు, పశువులు, చేపల పెంపకం లాంటిది చేపట్టడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. నాణ్యమైన పంట ఉత్పత్తులు సాధించేందుకు రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపించాలని సూచించారు. అనంతరం కె వి కే శాస్త్రవేత్తలు కెవికె లో అందుబాటులో ఉన్న ఉత్పత్తుల పైన, జీవన ఎరువులు, విత్తనాలు, కూరగాయల నారు, పండ్ల మొక్కలు, వర్మి కంపోస్ట్, అజోల్ల పై రైతులకు వివరించారు. సేంద్రియ వ్యవసాయం తోపాటు ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటిస్తూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ఎలాంటి హాని జరగకుండా వ్యవసాయం రైతులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కె బి కే శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, ఏ కిరణ్, డి ఆదర్శ్, పి అక్షిత్, ఎన్ సుగంధి, కంప్యూటర్ ప్రోగ్రామర్ ఏ నరేష్, ఇఫ్కో కంపెనీ ఏరియా మేనేజర్ వెంకటేశ్వర్లు, రైతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బంగ్లా న్యాయప్రక్రియ సక్రమంగా లేదు

## హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ జోయ్

**ఢాకా,**

బంగ్లా న్యాయ పక్రియను బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ జోయ్ తీవ్రంగా వ్యతిరేకించారు. తన తల్లి పట్ల బంగ్లా సర్కారు సరైన రీతిలో ప్రవర్తించడం లేదన్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ జోయ్ మీడియాతో మాట్లాడారు. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనాను అప్పగించాలని ఇటీవల బంగ్లాదేశ్ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో హసీనా కుమారుడు సాజీబ్ మాట్లాడుతూ బంగ్లా న్యాయ పక్రియను ఆయన వ్యతిరేకించారు. తన తల్లి పట్ల బంగ్లా సర్కారు సరైన రీతిలో ప్రవర్తించడం లేదన్నారు. సరిహద్దు వెంట ఉగ్రవాదం పెరుగుతున్నట్లు కూడా సాజీద్ భారత్‌ను హెచ్చరించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్ తన తల్లికి ఆశ్రయం కల్పించినందుకు ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే తన మాతృమూర్తిని చంపేందుకు మిలిటెంట్లు ఎ÷-లాన్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. షేక్ హసీనా అప్పగింతపై వచ్చిన అభ్యర్ధనను వాజిద్ తిరస్కరించారు. తప్పుడు రీతిలో తన తల్లిపై కేసులు పెట్టారని ఆయన ఆరోపించారు. సుమారు 17 మంది జడ్జీలను తొలగించి విచారణ కొనసాగించారని, పార్లమెంట్ ఆమోదం లేకుండానే చట్టాలను సవరించారని, డిఫెన్స్ అటార్నీలను కోర్టుకు రానివ్వలేదని అన్నారు. అప్పగింత కోసం బంగ్లాదేశ్ చేసిన రిక్వెస్ట్ను భారతీయ అధికారులు తిరస్కరిస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. మా అమ్మ ప్రాణాలను భారత్ రక్షించిందని, ఒకవేళ ఆమె బంగ్లాదేశ్‌ను వీడిచిపెట్టకుంటే, మిలిటెంట్లు ఆమెను చంపేవాళ్లు అని అన్నారు. హసీనా ప్రభుత్వం సమయంలో అరెస్టు చేసిన వేల మంది ఉగ్రవాదులను యూనుస్ ప్రభుత్వం రిలీజ్ చేసినట్లు ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం లష్కరే తోయిబా స్వేచ్ఛగా ఆపరేట్ చేస్తున్నట్లు చెప్పారు. బంగ్లా ఉగ్రవాదం పట్ల ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోందన్నారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న చలితీవ్రత

## ఏజెన్సీలో మరింత పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,**

రాష్ట్రంలో చలిగాలుల తీవ్ర పెరుగుతోంది. దీనికితోడు రాత్రపూట చలి పెరిగింది. ఏజెన్సీ జిల్లాల్లో చలి పంజావిసురుతోంది. కొన్ని జిల్లాలలో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణశాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్‌లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు పేర్కొన్నది. ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రంభీం, నిర్మల్ జిల్లాలతోపాటు మరో ఐదు జిల్లాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉన్నదని తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-యూలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.8 డిగ్రీలు, రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, చలిగాలుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరించారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 19నాటికి దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉన్నదని ప్రకటించింది.

# పట్టణంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవం

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయం

## జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ లింగారెడ్డి

నాగార్జునసాగర్ నవంబర్ 19 ప్రజా జ్యోతి





?ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని,జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి

అన్నారు,బుధవారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ప్రత్యేక నిధులతో సిసి రోడ్డును ప్రారంభించినట్లు ఆ పార్టీ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి తెలిపారు,ఈ రోడ్డును హిల్ కాలనీ మసీదు దగ్గర నుంచి బాలవిహార్ వరకు నిర్మించేందుకు ఏర్పాటు చేశామన్నారు ,అనంతరం,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లింగారెడ్డి ప్రారంభించారు,ఆ తరువాత ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమనరు,తమ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని" తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,చంద్రశేఖర్,రామకృష్ణ రెడ్డి, పగడాల నాగరాజు,ఉంగరాల శ్రీను,చిన్ని,ఆదాసు విక్రం,మోహన్ నాయక్,బిన్నీ,సాగర్ బాబు,సురేష్,ఖాసీం, మద్దాల భాను,శివ కుమార్,వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దండకారణ్యం నుంచి ఎపిలోకి నక్సల్స్

## పలు జిల్లాల్లో ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు

## ఏలూరులో 15మందిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం

**విజయవాడ,**

మావోయిస్టుల కదలికలతో ఏపీలో హై అలర్ట్ కొనసాగుతోంది. అడవిలో నుంచి ఏపీకి వచ్చిన మావోయిస్టుల కోసం భద్రతాబలగాల గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటికే విజయవాడలో 27మంది మావోయిస్టులను అరెస్టు చేసిన పోలీసులు.. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అల్లూరి జిల్లాల్లో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కాకినాడ జిల్లా కొప్పవరంలో ఇద్దరు మావోయిస్టులను అరెస్టుచేశారు. అలాగే ఏలూరులో 15 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అల్లూరి జిల్లాలో మంగళవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌పై ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని పరిణామాలతో మావోయిస్టులు ఏపీకి రావాలని చూస్తున్నారని మహేశ్ చంద్ర తెలిపారు. మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు. మావోయిస్టుల కదలిలకపై ఇంటెలిజెన్స్ నుంచి రెండు రోజుల క్రితం పక్కా సమాచారం వచ్చిందని చెప్పారు. మావోయిస్టులు ఏపీ నుంచి కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాలని చూశారని వెల్లడించారు. అలాగే ఏపీలోని ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ జిల్లాల్లో 31 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని మహేశ్ చంద్ర తెలిపారు. అరెస్టయిన వారిలో 9 మంది మావోయిస్టులు కేంద్ర కమిటీ సభ్యుడు దేవ్‌జీ అనుచరులుగా గుర్తించామని వెల్లడించారు. మిగిలినవారంతా సౌత్ బస్తర్ జోనల్ కమిటీ సభ్యులు అని పేర్కొన్నారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ బెజవాడలో కలకలం

## భారీగా నక్సల్స్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

## 27మంది మావోలను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడి

**విజయవాడ,**

మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ విజయవాడలో మావోయిస్టుల కలకలం రేగింది. కానూరు కొత్త ఆటోనగర్‌లో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ నిర్వహించారు. మావోయిస్టులు ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఈ క్రమంలో విజయవాడ నగరంలో భారీగా 27మంది మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. . కొత్త ఆటోనగర్‌లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో అక్టోపస్, గ్రే హౌండ్స్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి 27 మంది మావోలను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై కృష్ణా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా ఎన్ కౌంటర్ అనంతరం కొత్త ఆటోనగర్‌లో 27 మందిని అదుపులోకి తీసుకున్నామని.. నేడు ఇది చాలా మేజర్ ఆపరేషన్ అని చెప్పుకొచ్చారు. దేవ్ జీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు, అతనితో పాటు ఉన్న తొమ్మిది మంది ప్రొటెక్షన్ టీంను పట్టుకున్నామన్నారు. మిగతా వారు కూడా నక్సల్ ఆపరేషన్‌లో కీలకంగా ఉన్నట్లు చెప్పారు. డీజీపీ పర్యవేక్షణలో ఈ మొత్తం నడిచిందని తెలిపారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను బుధవారం డీజీపీ వెల్లడిస్తారని అన్నారు. వెపన్స్ కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచే వారంతా వివిధ మార్గాల్లో విజయవాడకు వచ్చినట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో 21 మంది మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నారన్నారు. రాష్ట్ర పోలీసుకు వచ్చిన సమాచారంతో ఈ ఆపరేషన్ మొత్తం సాగిందని తెలిపారు.హిడ్మా ఇక్కడ నుంచే వెళ్లారనేది ఇంకా స్పష్టత లేదని ఎస్పీ అన్నారు. వారందరినీ పూర్తిగా విచారణ చేశాక వివరాలు తెలుపుతామని.. పోలీసులకు ఉండే ÷ర్ ఫోర్స్‌తో వారు ఎదురు తిరిగలేరన్నారు. ఐదు జిల్లాల్లో నేడు ఈ ఆపరేషన్ జరిగిందని.. కృష్ణా జిల్లా పరంగా తమ ఆపరేషన్ వివరాలు తెలియజేసినట్లు చెప్పారు. డేటా మొత్తం తీసుకుని, విచారణ ముగిశాక అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. ఇది ఇండస్ట్రియల్ ఏరియా అని.. లేబర్ చాలా మంది ఉంటారని తెలిపారు.